

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
సోమవారం 16 డిసెంబరు 2024


# జర్నలిస్టుల సమస్యలపై మరో ఉద్యమం



- జర్నలిస్టులపై దాడులు జరిగితే సహించేది లేదు -అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి -కలసికట్టుగా జర్నలిస్టుల అభివృద్ధి కోసం కృషి : టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్

మిగతా 5లో

## పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ అనురాధ



మిగతా 4లో

# నేటి ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి



మిగతా 8లో

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు




మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో

# సంగయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్



ఆకుల స్వర్గీయ ఆకుల సంగయ్య మెమోరియల్ టోర్నమెంటును ఆయన కుమారులు పవన్. సాయిలు నిర్వహించారు మల్కాపూర్ గ్రామ పరిధిలోని హైవే కడక్ చాయ్ బాక్స్ క్రికెట్ నందు ఆదివారం నిర్వహించారు గెలుపొందిన విజేతలకు 3000 నగదు తో పాటు విన్నర్ కప్పు రన్నర్ కప్పు బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ బౌలర్ మాన్ అఫ్ ద మ్యాచ్ అవార్డులను అందించనున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నామ నీ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, అవధుల్లేని ఆనందం

## ఎల్లలు దాటిన ఆత్మీయ అనురాగం మధుర స్మృతులు



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989,1990వ సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మత్ పల్లి రీసర్ట్లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 34 సంవత్సరాలు తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి నాడు పాఠశాలలో గడిచిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు. ఇక్కడే చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యార్థులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి వైకుంఠం దేశికులు అమరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు హాజరై వారు మాట్లాడుతూ 34 సంవత్సరాల తర్వాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు.పట్టుదలతో క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యా బోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులు అందరూ కలసి తమవంతుగా గురువులను గౌరవిస్తూ శాలువలతో ఘనంగా సన్మానించే జ్ఞాపకను అందజేశారు. ఈకార్యక్రమానికి కాసం నవీన్ కుమార్, పి. అమరేందర్,అంజలి గంగిశెట్టి బాలయ్య, లక్ష్మణ్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కుకునూరుపల్లి మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందకిషోర్ శర్మ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుకునూరు పల్లి మండల విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యుల సమావేశం రామాలయ దేవాలయంలో ఆదివారం నిర్వహించారు. కుకునూరు పల్లి మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడిగా నందకిషోర్ శర్మ,ఉపాధ్యక్షులుగా ఇండ్ల కనకయ్య, గట్టు అనిల్,లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యులుగా ప్రధాన కార్యదర్శిగా కొమురవెల్లి సంతోష్, దాకూరి స్వామి, గౌరారం కృష్ణ, న్యాయ సలహాదారులు మురళీమోహన్, భజన మండల అధ్యక్షుడు ఎల్లురామిరెడ్డి, ధర్మ ప్రసాదంగా దత్తు, గోరక్ష ప్రధానగా హరీష్, లు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నందకిషోర్ శర్మ మాట్లాడుతూ. హిందువుల ఐక్యత మత మార్పిడి సనాతన ధర్మం పరిరక్షణ కోసం ఎల్లవేళలా పనిచేస్తానని అలాగే ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మీయ అనురాగాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు

### గురువులకు జ్ఞాపికలు అందజేత - చిన్ననాటి జ్ఞాపకాలు - ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి - సమాజానికి దిక్సూచి గురువులు

మిరుదొడ్డి,మేజర్ న్యూస్: చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ 1986-87 పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలిసీ తెలియని వయస్సులో ఉన్న పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడమే గురువుల బాధ్యత అని అన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలను గుర్తించి సన్మానించి జ్ఞాపికలను అందజేయడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.చీకటిలో వెలుగులు నింపడమే గురువుల కర్తవ్యమని అన్నారు.వివిధ రంగాలలో ఉన్న వారు సమాజానికి సేవ చేయాలని సూచించారు. 37 సంవత్సరాల తరువాత కలుసుకోవడం అభినందనీయమని అన్నారు.అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేలేటి మృత్యుంజయ శర్మ, పృథ్వీ రాజ్, రుస్తుం తో పాటు



పూర్వ విద్యార్థులు గొట్టం కోటేశ్వర్, లింగాల రాజలింగా రెడ్డి, మంచాల చంద్రం, గరిపల్లి శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, వల్లాల సత్యనారాయణ, సత్తు గోవర్ధన్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, గున్నాల భిక్షపతి,వర ప్రసాద్ , ఆకుల మోహన్, చెన్నప్ప, మద్దెల లక్ష్మణ్ , మల్లికార్జున్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులోని కుంభకోణంను సందర్శించిన పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జన హృదయ నేత మన సంగారెడ్డి నియోజక వర్గ అసెంబ్లీ కంటెస్టెంట్ అభ్యర్థి మరియు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు తన జన్మదినాన్ని పురస్కరించుకొని తమిళ నాడు రాష్ట్రానికి సంబంధించిన కుంభ కోణంలోని ఆలయాలలో తన సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, కుమారుడు మనోజ్ లతో కలిసి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజక ప్రజలందరూ ఎల్లవేళలా సుఖ సంతోషా లతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషం గా ఉండాలని తన పుట్టినరోజు సందర్భంగా ఆ భగవంతున్ని ప్రార్థించానన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బట్టాచార్య సుందరయ్య పంతులు, పట్లోళ్ల వీరా రెడ్డి, గురు ప్రసాద్, సోమ శంకర్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ మృతికి డిగ్రీ స్నేహితుల చేయూత



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: డిగ్రీ చదువుకున్న తోటి స్నేహితుడు కానిస్టేబుల్ వెంకటేశం (గాడిచేర్లపల్లి) మృతి చెందిన విషయం తెలుసుకున్న తోటి డిగ్రీ (2005-07) డిగ్రీ బ్యాచ్ స్నేహితులు బాసటగా నిలిచి తమ వంతు సహాయంగా 45,000/- జమ చేసి వారి కుటుంబానికి ఆదివారం రోజున అందజేశారు.మీకు మేము ఎల్లప్పుడూ తోడు వుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హరికిరణ్, సంపత్ తదితర తోటి స్నేహితులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రహ్మ కర్మ రాష్ట్ర కార్యదర్శిగా బాల బ్రహ్మం



కొండపాక మేజర్ న్యూస్.... తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర కార్యదర్శిగా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలబ్రహ్మణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆదివారం హైదరాబాద్ లో విశ్వకర్మ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో విశ్వకర్మ మాత్య సంగం అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆచార్యులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బాలబ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం మాపై మరింత బాధ్యత పెరిగిందని సంఘం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు నాకు సహకరించిన ప్రతి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాడు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాల్కోట వెంకటాచారి కోశాధికారి రవీంద్ర చారి ఉపాధ్యక్షులు విష్ణు చారి వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారి ఇళ్ల స్థలాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారుల ఇంటి స్థలాలను కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరిశీలించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆదేశాల ప్రకారం ఇళ్ల స్థలాలు నిర్మాణం కోసం స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మంద శ్రీను, కొమరవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భీమగోని సాగర్, వడ్లూరి వంశీ, కోడం పద్మ నీలయ్య ధరావత్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి కనకయ్య, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



మునిపల్లి, మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ ఏ) ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతుగా పి ఆర్ టియు మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి గంధం మల్లికార్జున్ వారి మాతృమూర్తి గంధం సరస్వతీ ఫౌండేషన్ ద్వారా 2000 లను వ్యక్తి గతంగా సమ్మె శిబిరానికి అందజేసినందుకు ఎస్ఎస్ఏ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలి

▸▸ పే స్కేల్ అమలు చేసి...ఉద్యోగ భద్రత కల్పించాలి ▸▸ బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఉద్యోగులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలోని అన్ని విభాగాలలో దాదావు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తూ, ఏండ్ల తరబడిగా చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండరని, అందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం... ఏనాడు వీరి సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నారని, అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. ఏపీలో నేడు వీరికి పే స్కేల్ ఇస్తున్నారని, తెలంగాణలో కూడా అమలు చేసి వారిని ఆదుకోవాలన్నారు వేడుకున్నారు.

తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్ధంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా, వీరికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు.ప్రతి ఉద్యోగికి రూ. 10 లక్షల జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని,ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వీరికి వెయిటేజ్ కల్పించాలన్నారు.ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి సలహాదారుడు పి.బడేసాబ్, గాలిగల్ల సాయిబాబా, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇంద్రకంటి సరిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నవనీత గౌడ్, కోశాధికారి శ్రీవాణి, రమ్య, ఫరీన్, గిరిజా భవాని, మధురవాణి, మోహన్, సరస్వతి, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు అన్యాయం చేస్తున్న సంగీత నాటక అకాడమీ

## దక్కన్ థియేటర్ స్కాలర్ అసోసియేషన్ నేతల వెల్లడి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ రంగస్థలం, నాట్య మరియు సంగీత కళాకారులకు అన్యాయం చేస్తుందని దక్కన్ థియేటర్ స్కాలర్స్ అసోసియేషన్ నేతలు ఆవేదన చెందారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాజా పాషా, ఇతర సభ్యులు ప్రణయ రాజ్, జి.రామారావులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన ముగించుకున్న సందర్భంగా ప్రజావారోత్సవాలను కళారూపకంగా 21 రోజులు నిర్వహించేందుకు సంగీత నాటక అకాడమీకి అప్పగించడం జరిగిందన్నారు. ఈ సంస్థ చైర్మన్ ప్రొ. అలేఖ్య వుంజాల యూనివర్సిటీలో రంగస్థలం, నాట్య ,సంగీత శాస్త్రంలో విద్యనభ్యసించిన నిరుద్యోగులకు ఈ అవకాశం కల్పించకుండా, తన ఇష్టానుసారంగా వ్యవహరించాలని అన్నారు. వివిధ యూనివర్సిటీల్లో శిక్షణ పొందిన దాదావు 5,000 మంది కళాకారులు అందుబాటులో ఉన్న , బయట వ్యక్తులను తెచ్చి నాలుగు రోజులు తర్ఫీది ఇచ్చి, 21 రోజులు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ప్రదర్శన చేయించారన్నారు. దీని ద్వారా గుర్తింపు పొందిన తాము నష్టపోవడమే



కాక ప్రజాధనం కోటి రూపాయలు నిరుపయోగమయ్యాయని తెలిపారు. ప్రభుత్వం దీనిపై సమగ్ర విచారణ జరిపి దీనికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను గుర్తింపు పొందిన తమకు అందేలా చూడాలని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి ,సాంస్కృతిక శాఖ మంత్రి లు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## సనత్‌నగర్ ఇంచార్జ్ డాక్టర్ నీలిమకు భారతీయ మహిళా విజయవంతుల పురస్కారం




సోమాజిగూడ / మేజర్ న్యూస్ :సనత్నగర్ ఇంచార్జ్ మరియు ఏఐసీసీ సభ్యురాలు డాక్టర్ కోటా నీలిమ సామాజిక మార్పు రంగంలో ఆమె అందించిన అద్భుత సేవలకు గుర్తింపుగా భారతీయ మహిళా విజయవంతుల పురస్కారాన్ని అందుకున్నారు. అధికారం బెంగళూరులో జరిగిన ఘనమైన కార్యక్రమంలో ఈ పురస్కారం ఆమెకు మణిహారినీ రాజ కుటుంబానికి చెందిన ఆమె రాజకుమారి ప్రమోదా వడియార్ చెతుల మీదుగా అందజేశారు.ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ట్రోఫీ మరియు ప్రశంసాపత్రంతో కూడి ఉంది. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష సేవలందించిన మహిళలకు ఈ పురస్కారాలు ప్రదానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టర్ నీలిమ ఎంపికైనట్లు తెలిపారు.ఇతర విభాగాలలో పురస్కారాలు అందుకున్నవారిలో ప్రముఖ గాయని కవిత కృష్ణమూర్తి, సామాజిక కార్యకర్త శ్రేయా పటేల్, నటి సమీరా రెడ్డి, జర్నలిస్ట్ ధన్యా రాజేందర్న్, న్యాయవాది పింకీ ఆనంద్, మరియు ఇడ్లీ అమ్మగా ప్రసిద్ధి పొందిన మీనాక్షి అమ్మ ఉన్నారు.ఈ పురస్కారం తను చేసిన సామాజిక సేవలకు ఇచ్చిన విలువైన గుర్తింపు అని అన్నారు. ఈ అవార్డు తెలంగాణ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటిచెప్పడమే కాకుండా, మహిళా సాధికారతకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# జ్ఞానమాల



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో 106 వ ఆదివారాలు జ్ఞానమాల విజయవంతంగా చేసుకుంటున్న అభ్యుదయ యువజన సంఘం కార్యకర్తలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. హయత్ నగర్ అన్మగల్ హయత్ నగర్ డివిజన్ ఎల్బీనగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా లోని ఓల్డ్ నేషనల్ హైవే పక్కన ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బోడ నరసింహ, అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షులు జెనిగె జెనిగె కుమార్, ప్రధాన కార్యదర్శి జాయ ఈశ్వర్, గంగని కిషన్, కాటేపాక మల్లేష్, కాటపాక బాబురావు, సూలారం నాగరాజు, కుమార్ నాయక్, వెంకన్న, చెరుకూరు చైతన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబెడుతున్న సీఎం సహాయ నిధి : శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ :ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.6,28,700 సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 18 చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, నాయకులు మేడి చంద్రశేఖర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పురా ప్రభుత్వ హాస్టల్‌లో కామన్ డైట్ మెనూను ప్రారంభించిన రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ డి.ఎస్.చౌహాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ గురుకులాలు,వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమార్థం 40శాతం మెస్ ఛార్జీలను పెంచడం,200శాతం కాస్మోటిక్ ఛార్జీల పెంపు మెనూ పెంపు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్ బహదూర్‌పురాలోని టి.జి.ఎం.ఆర్.ఎస్. గర్ల్స్ గురుకులాన్ని సందర్శించి,అక్కడ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గురుకులంలోని వంట గదిని పూర్తిగా పరిశీలించి,అక్కడ వంట సామాగ్రి,నిత్యావసర వస్తువులను,భోజనంను పూర్తిగా పరిశీలించారు. బియ్యం,కూరగాయలు తదితర వస్తువులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం ప్రిన్సిపాల్,వార్డెన్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం హాస్టల్ విద్యార్థినులతోకల్సి మెనూ ఛార్జీల పెంపు కరపత్రం చేతిలో పట్టుకుని వారితోకల్సి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

## సనత్‌నగర్‌లోని బాలికల గురుకులంలో కామన్ డైట్ ప్రొగ్రామ్‌ను ప్రారంభించిన ఉమెన్స్ సెఫ్ట్ వింగ్ ఎస్సీ జె. ఆశోక్‌కుమార్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః సనత్‌నగర్‌లోని గురుకులం హాస్టల్‌లో శనివారం కామన్ డైట్ ప్రొగ్రామ్‌ను ఉమెన్స్ సెఫ్ట్ వింగ్ ఏసీ్స జె. ఆశోక్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు

### మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, 2,868 మంది హాజరు కాగా, 2,987 మంది గైర్హాజరు అయ్యారని 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్ లో 2859 పరీక్ష రాయిగా, 2,996 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసిన జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఆదివారం రోజున హరిత మినర్వా హొటల్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కేంద్ర మంత్రి జిల్లాలోని ఒక వివాహ విందులో పాల్గొనడానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి మధు తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి చేతులమీదిగా మెడికవర్ హాస్పిటల్స్ వారి మెడికవర్డ్ ఫామిలీ కార్డును ఆవిష్కరణ




రామచంద్రపురం మేజర్ న్యూస్, "ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు. ఈ యొక్క కుటుంబ కార్డు వంటివి నాణ్యమైన ఆరోగ్యాన్ని సామాన్యులకు మరింత చేరువ అవ్వటానికి ఎంతో ఉపయోగపడతాయి. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణను మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఈ ఫామిలీ కార్డు ఒక ముందడుగు అని అన్నారు. అనంతరం సెంటర్ హెడ్ శ్రీకాంత్ మాట్లాడుతూ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ - ఇప్పుడు మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డ్ తో మా రోగులతో బంధాన్ని బలోపేతం చేయడానికి మరియు మేము సేవ చేసే ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో ,అనుభవజ్ఞులైన డాక్టర్స్ సరసమైన ధరలతో ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను విస్తరించడానికి మా మార్గం అని అన్నారు. మెడికల్ హెడ్ విష్ణు మాట్లాడుతూ మెడికవర్డ్ కార్డు తో మీరు ఎక్కడ ఉన్నా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్నిఈ యొక్క కార్డు ద్వారా వినియోగించుకోవచ్చు అని అన్నారు.

## పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గ్రూప్ II పరీక్షల సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆదివారం రోజున సందర్శించి బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బంధుబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ నెల 15, 16 రెండు రోజులు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.సిద్దిపేట పట్టణంలో ఉన్న సిద్దిపేట వన్, టౌన్ టూ టౌన్, 3 టౌన్, పోలీస్ స్టేషన్ల పరిధిలో 37 పరీక్ష కేంద్రాల వద్ద 163 %దీచీూా% 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు రోజులు పరీక్షా కేంద్రాల వద్ద 315 మంది అధికారుల మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఆదివారం రోజున హరిత మినర్వా హొటల్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కేంద్ర మంత్రి జిల్లాలోని ఒక వివాహ విందులో పాల్గొనడానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి మధు తదితరులు హాజరయ్యారు.

# ఎం.ఎన్.ఆర్ గ్రూప్ 2 పరీక్ష కేంద్రం ఆకస్మిక స్థానికే చేసిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

### సెల్ ఫోన్లు, లగేజీ భద్రపరచడానికి డబ్బులు వసూలు చేయొద్దు వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చేయాలి

సంగారెడ్డి, మేజర్ న్యూస్...సంగారెడ్డి ఎమ్మెన్నార్ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో సెల్ఫోన్ డిపాజిట్, లగేజీ డిపాజిట్ ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థులు సెల్ఫోన్ డిపాజిట్ కొరకు 50 రూపాయలు వసూలు చేస్తున్నట్టు అదనపు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.లగేజీ సెల్ఫోన్ లు భద్రపరచడానికి ఎలాంటి రుసుములు వసూలు చేయొద్దని సిబ్బందిని, కళాశాల యజమాన్యం ను ఆదేశించారు. అభ్యర్థుల నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చివేయాలని సూచించారు. గ్రూప్ టు పరీక్ష నిర్వహిస్తున్న కేంద్రాలలో సెల్ఫోన్ డిపాజిట్ కోసం ఎలాంటి డబ్బులు వసూలు చేయొద్దు అనే ఒక ప్రకటన విడుదల చేశారు.



## క్రీడా జ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ స్పోర్ట్స్ కిట్స్ అందజేత



చిన్నకోడూరు,మేజర్ న్యూస్ : క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఇబ్రహీం నగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు క్రీడా వస్తువులు అందజేశారు. క్రీడా పరికరాలు పంపిణీ చేసిన క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులకు ఆదర్శ పాఠశాల పీడీ ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మెన్ ఎంఎస్ కె హైదర్ పటేల్, ఫౌండేషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, నరేష్, నవీన్, నర్సింలు, విజయరేఖ,ఆదర్శ పాఠశాల పీడి గుండి ప్రవీణ్ పాల్గొన్నారు..

# మల్లన్న జాతర మరియు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ అనంతసాగర్ గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మల్లన్న స్వామి జాతర మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న మాజీ



శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి మరియు రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజు ఉప సర్పంచ్ సిద్దు మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్,నాయకులు జ్ఞానేశ్వర్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై మరో ఉద్యమం

## -జర్నలిస్టులపై దాడులు జరిగితే సహించేది లేదు -అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
## -కలసికట్టుగా జర్నలిస్టుల అభివృద్ధి కోసం కృషి : టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్



సంగారెడ్డి, మేజర్ న్యూస్...జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ ఆధ్వర్యంలో మరో ఉద్యమం చేపడుతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేద్దాం జర్నలిస్టులపై దాడులు జరిగితే సహించేది లేదు అని టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ అన్నారు. శనివారం నాడు సంగారెడ్డి టీ డబ్ల్యూ జె ఎఫ్ డివిజన్ అధ్యక్షులు గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్. జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ మాట్లాడుతూ మనలో మనం ఐక్యతగా ఉంటే



కాపాడుకోవడం కోసం మనమందరం ఏకతాటిపై ఐక్యంగా ఒకరికొకరు మన మనసులో ఏది ఉన్నా కూడా అన్ని పక్కకి తొలగించేసి మనం ఐక్యంగా సమస్యల పైన పోరాడి మన జిల్లాలో కూడా ఏకైక సంఘంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ అని నిరూపించుకునే విధంగా మీరందరూ కృషి చేస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా జిల్లాలో కూడా కొన్ని సమస్యలు ఉన్నవి ఇళ్ల స్థలాలు ఆరోగ్య భీమా జర్నలిస్టులపై దాడులు చాలామంది ఎదుర్కొంటున్న సమస్య మనందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి ఎలాంటి పరిస్థితులు వచ్చిన ముందుంటామని. మనకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్న మన యూనియన్ లో ఉన్న నాయకులు గానీ సభ్యులు కానీ ఏ ఒక్కరు వెళ్ళిపోకుండా త్వరలో మన యూనియన్ ని ముందుకు తీసుకు పోదాం అని ఆలోచనతో ఉన్నారు ఇలాంటి చైతన్యం రావాలి. చైతన్యం గల యూనియన్ నే టి డబ్ల్యూ జేఎఫ్ అని జిల్లా అధ్యక్షులు అన్నారు రాష్ట్రంలో గాని ఉమ్మడి రాష్ట్రంలో గాని మన జర్నలిస్టులకు హక్కుల కోసం పోరాడే ఏకైక యూనియన్ ఫెడరేషన్ అని మనము అధైర్య పడకుండా ఉండాలి మనం కూడా భవిష్యత్తు పునర్నిర్మాణం కోసం యూనియన్ నిర్మాణం కోసం యూనియన్ బలోపేతం కోసం మన సమస్యలను మన హక్కులను సమస్యలపై పోరాడదాం అని పిలుపునిచ్చారు ప్రతి డివిజన్లో టీయూడబ్ల్యూజేఎఫ్ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని త్వరలో జిల్లాస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లాలో పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేసుకుందాం జర్నలిస్టు సమస్యలపై పోరాడుదాం కలిసి ఉంటే కలదు సుఖం. చేయి చేయి కలుపుదాం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుదాం. అని జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాండు మరియు టియుడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కార్యవర్గ సభ్యులు డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శి రాజు, సభ్యులు దండు ప్రభు, శరత్, బాల్ రాజ్, షౌకత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బి.సి "ఏ" లోకి మార్చుతూ బిల్లు ప్రవేశపెట్టాలి

## -అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టకుంటే ప్రజా భవన్ ముట్టడిస్తాం
## -ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మారుస్తానని ఇచ్చిన హామీని నేటి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని..లేకుంటే ప్రజా భవన్, అసెంబ్లీ ,ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరించారు. ఆదివారం ముదిరాజ్ ఏసీ కన్వెన్షన్ హాల్లో ముదిరాజ్ హక్కుల సాధన సమితి సభ్యులు నిర్వహించిన సన్నాహ సమావేశంలో ముదిరాజులకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించి..ఈ సందర్భంగా మాట్లాడారు.. తరాలు మారిన ప్రభుత్వాలు మారిన ముదిరాజుల తల రాతలు మారడం లేదని ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏలోకి మారుస్తానని ముదిరాజులకు జరిగిన అన్యాయంపై అండగా ఉంటానని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు లోన్లు ఇస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు ముదిరాజ్ లను పట్టించుకోవడంలేదన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మరిచాడని, ముదిరాజుల బతుకులు ఆగమైతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నుండి ముదిరాజ్ హక్కుల సాధనే ధ్యేయంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ హక్కుల సాధన సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షుడు పడిగె ప్రశాంత్, రాగుల రాజు, గౌరవేని సుమన్, పడిగె లింగం, గౌరవేని కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుని చెంత గోదాదేవి ప్రతిష్ట



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక శ్రీ పాత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు సమర్పించిన కానుకలతో గోదాదేవి అమ్మవారి విగ్రహాన్ని రూపొందించి ఆదివారం విగ్రహ ప్రతిష్ట, అభిషేకం,పూజలు నిర్వహించారు ఆలయ అధ్యక్షులు మాంకాల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి అధ్యక్షుడు గంప శ్రీనివాస్ తో కలిసి మాంకాల నవీన్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారు ఉన్నచోట గోదాదేవి అమ్మవారు కూడా ఉండడం మంచిదని వేదపండితుల సూచన మేరకు అమ్మవారి విగ్రహాన్ని కూడా ప్రతిష్టించామని తెలిపారు.ధనుర్మాసం సందర్భంగా ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు హారతులు నిర్విఘ్నంగా కొనసాగుతాయని అమ్మవారికి కూడా ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తామని భక్తులు విశేషంగా తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ,సమితి ప్రతినిధులు సభ్యులు పుల్లూరి శివ కుమార్, కొర్తివాడ శ్రీనివాస్,కిషన్,కాచం కాశీనాథ్,శ్రీనివాస్,గౌరీశంకర్, కమిటీ సభ్యులు మహిళా గోష్ఠి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నూతన జంటలను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మనూర్ మండల కేంద్రానికి నరసింహారెడ్డి కుమారుని వివాహం పట్టణంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ జరగగా అట్టి కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి అలాగే పోతన్ పల్లి గ్రామానికి చెందిన దాడే నర్సింలు కుతూరు మేఘన తుకారాం వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి గ్రామ మాజీ ఎంపీటీసీ సత్యయ్య విజయ్ కుమార్ యాదవ్ కట్ట గోపాల్ బాలాజీ సర్పంచ్ రాములు నాయకులు మానయ్య భాగయ్య పోచయ్య విఠల్ నారాయణ మొగులయ్య నాగయ్య మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, జైపాల్ రెడ్డి,మాన్నాన్, ప్రసాద్, గోపాల్ రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# కొల్చారం మండలానికి 108 అంబులెన్స్

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్



కొల్చారం మేజర్ న్యూస్: ఇప్పటివరకు కొల్చారం మండలానికి 108 లేనందున నర్సాపూర్ మెదక్ 765 D రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి అత్యవసర సమయంలో108 వచ్చేది కాదు అట్టి ప్రమాద వల్ల 108 సమయానికి రానందున ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి ద్వారా కొల్చారం మండలానికి 108 మంజూరు ఇప్పించినందుకు వారికి ఎల్లవేళల కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతతో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు అడిగిన వెంటనే 108 అంబులెన్స్ కొల్చారం మండలానికి మంజూరు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదములుఇట్టి 108 అంబులెన్సు మంజూరు కు సహకరించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ కి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తిరుమల సుహాసిని రెడ్డి కి ఎక్స్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన నాగుల గారి మల్లేశం మండల మండల అధ్యక్షులు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



మునిపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్ద చెల్మెడ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జేట్టి సుధాకర్, మండల నాయకులు బండారి పాండు, చిన్నచేల్మెడ పార్టీ అధ్యక్షులు ఒగ్గు మోహన్, నాయకులు బుర్ర సురేష్, నర్సింలు, మాణేయ్య,ఆలయ ధర్మకర్త కుమార్, సభ్యులు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పోరాట త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐలో చేరండి

**- సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**
**- ఆకునూరులో సీపీఐ సభ్యత్వ నమోదు ప్రారంభం**

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల : పోరాటాలు, త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ లో ప్రజలు చేరాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఆకునూర్ గ్రామంలో సీపీఐ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణాలు త్యాగం చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐ పార్టీది అని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ రంగసంస్థలను కేంద్రం పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తోందని మండిపడ్డారు. నియంతృత్వం, ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన విపక్షాలు, మేధావులు, కవులు కళాకారులపై కక్షగట్టి అక్రమ కేసులు పెడుతోందన్నారు. తెలంగాణలో నియంతృత్వ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించిన స్ఫూర్తితోనే కేంద్రంలోనూ నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మాయమాటలు చెప్పిన బూర్జువా పార్టీలు ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి అందాలంటే పేద ప్రజల రాజ్యం రావాలని, అందుకు దేశంలో



కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమని అన్నారు. ఘనమైన చరిత్ర కలిగిన సీపీఐకి ఈనెల 26న వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆవిర్భావ వేడుకలను ప్రతీ గ్రామంలో ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎర్ర అశోక్, కడారి రాజు, బోయిని మల్లేశం, అమరగొండ నర్సింహులు, నీల కనకయ్య, జక్కుబాల కిషన్, కోయినేని మల్లయ్య, మీనుగు బాల రాజు, ఏళ్ల కృష్ణమూర్తి, శనిగరం రమేష్, శెట్టె మల్లయ్య, అమరగొండ నర్సయ్య, అమరగొండ రాజు, కళ్లెం కుమార్,పుల్లని రత్నం, అమరగొండ మల్లేశం, పరమ శేఖర్ యాదవ్, గూడ రాజారెడ్డి, బోయిని పోశెట్టి, సంజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజలు పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి





రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం బొంతపల్లి లో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో దివ్య మహపడి పూజ కార్యక్రమం లో పాల్గొన్న భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .అలాగే సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల బి.అర్.ఎస్ మండలం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్,గణేష్,దేవేందర్,వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో మాజీమంత్రి హరీష్ రావు

**తూప్రాన్ అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు**

తూప్రాన్: మేజర్ న్యూస్: తూప్రాన్ అయ్యప్ప దేవాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు మరియు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తూప్రాన్ అయ్యప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద్ సేకరించారు, అనంతరం మున్సిపల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రానున్న సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ గణ విజయం సాధించాలని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మండలం నుంచి టిఆర్ఎస్ పార్టీ నుంచి భారీ ఎత్తున మంత్రి హరీష్ రావు గారికి ఘన స్వాగతం పలికారు, ముందుగా సాంప్రదాయబద్ధంగా అయ్యప్ప దేవాలయానికి తీసుక వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ఒంటరి ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ మాజీ చైర్మన్ కౌన్సిలర్ సత్య లింగం, దుర్గారెడ్డి, తదితరు పాల్గొన్నారు,



మాజీ మంత్రి హరీష్ రావు గారికి మున్సిపల్ మాజీ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి కారు దిగగానే శాలువాతోని స్వాగతం పలికారు అనంతరం అయ్యప్ప దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు, టిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సతీచారి, మైనారిటీ అధ్యక్షుడు షేక్ బురాన్, మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు,

## పెద్ద చెల్మేడ లో అంగరంగా వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం



మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని పెద్దచెల్మెడ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ కళ్యాణంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, పైతర సాయికుమార్ మాజీ జెడ్పిటిసి మీనాక్షి సాయికుమార్ తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు స్వామివారిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జెట్టి సుధాకర్, మండల నాయకులు బండారి పాండు , బీఆర్ ఎస్ చిన్నచల్మెడ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు మోహన్, నాయకులు బుర్ర సురేష్ , నర్సింలు, మాణయ్య, ఆలయ ధర్మకర్త కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాలకు సర్వం సిద్ధం

సిద్దిపేట:మేజర్ న్యూస్: చాంద్రమానం మార్గశిర మాసంలో సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించడంతో ధనుర్మాసం ప్రారంభమవుతుంది.ఈ మాసం శ్రీ మహావిష్ణువుకు ఎంతో ప్రీతి పాత్రమైన మాసంగా చెప్పుకుంటారు.ఈ మాసంలో చేసే వ్రతాలు,పూజలు,పుణ్య కార్యాలు తప్పకుండా ఫలప్రదం అవుతాయని వేద పండితుల మాట.ఈ మాసం ఆరంభం సోమవారం మొదలుకొని సంక్రాంతి పండుగ వరకు ఉత్సవాలు వేడుకగా జరుగుతాయి.ముఖ్యంగా వైష్ణవాలయాల్లో దివ్య ప్రబంధమైన తిరుప్పావై గానంతో స్వామిని మేలు కొల్పడం,కొలవడం ఆనవాయితీగా వస్తుంది.అంతటి విశేషమైన మాసాన్ని వైభవంగా జరిపించేందుకు సిద్దిపేట పట్టణంలోని మోహినీ పుర శ్రీ వేంకటేశ్వరాలయం ముస్తాబైంది.ఈ సోమవారం మొదలుకొని జనవరి 16 వరకు ధనుర్మాస ఉత్సవాలు ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నారు.ప్రతిరోజు తెల్లవారుజామున తిరుప్పావై గానంతో పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అదేవిధంగా సాయంత్రం ఉత్సవాలు వేడుకగా నిర్వహిస్తారు.ఈ మాసంలో ప్రత్యేకంగా వ్రతాలను ఆచరించడం అనాదిగా వస్తుంది.ఆ వ్రతాన్ని ధనుర్మాస వ్రతంగా పిలుస్తారు నెలరోజుల పాటు జరిగే ధనుర్మాస ఉత్సవాల్లో ఎన్నో విశిష్టతలను కలిగి ఉ



ంటుంది.యజ్ఞ క్రతువుతో పాటు స్వామివారి కళ్యాణోత్సవం కూడా నిర్వహిస్తారు ఈ మాసంలో.ఇందులో భాగంగానే వైకుంఠ ఏకాదశి,ముక్కోటి



ఏకాదశిని ఘనంగా నిర్వహించుకుంటారు.ముక్కోటి ఏకాదశికి కూడా భక్తులు లక్షల సంఖ్యలో ఆలయానికి విచ్చేసి ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటారు.

## పద్మశాలి సంఘం పట్టణాధ్యక్షుడిగా చేరాల రవీందర్



బెజ్జంకి,సూర్యన్యూస్: పద్మశాలి సంఘం పట్టణాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చేరాల రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం మండల కేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం సమావేశంలో ఎన్నిక నిర్వహించగా చేరాల రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ సంజీవన్ రావుపేట్ గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి జాతర కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# హెచ్‌సీఎల్ సైక్లోథాన్ మొదటి ఎడిషన్ విజయవంతం

## 1500 మందికి పైగా పాల్గొన్న సైక్లిస్టు







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హెచ్‌సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ ఆదివారం 1,266 మంది పురుషులు, 224 మంది మహిళలతో కలిపి 1,500 మందికి పైగా సైక్లిస్టుల ఉత్సాహ భరితమైన ఆనందోత్సాహాల మధ్య ఔటర్ రింగ్ రోడ్లో విజయవంతంగా ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో, భారతీయ సైక్లింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హై-ఎనర్జీ ఈవెంట్కు హెచ్‌సీఎల్ గ్రూప్ నుంచి ముఖ్య ప్రతినిధులు, స్ట్రాటజీ, హెచ్‌సీఎల్ గ్రూప్ ,అధ్యక్షుడు సుందర్ మహాలింగం, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ బ్రాండ్ స్ట్రాటజీ హెడ్, హెచ్‌సీఎల్ గ్రూప్ రజత్ చందోలియా,హెచ్‌సీఎల్ టెక్ డిజిటల్ బిజినెస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లి, హెచ్‌సీఎల్ టెక్ ఎవిపి శివ ప్రసాద్, హెచ్‌సీఎల్ టెక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిర్మలా దాట్ల, సీఎఫ్ఐ డైరెక్టర్ వివిన్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కోకాపేట్ కూడలి నుంచి కొల్లూరు ,జంక్షన్ వరకు సుందరమైన 23-కిమీ మార్గంలో పలు లూప్లలో సైకిల్ తొక్కారు. ఈ సైక్లోథాన్కు ఆకర్షణీయమైన మొత్తం ఛ33.6 లక్షల ప్రైజ్ పూల్ అందించబడింది. సైక్లోథాన్ కోసం భారతదేశంలో ఇది అతి పెద్ద మొత్తం కాగా, దీన్ని ప్రొఫెష నల్ అమెచ్యూర్ కేటగిరీలలో మొదటి ముగ్గురు పురుష, స్త్రీ ఫినిషర్లకు అందించారు. ఈ కార్యక్రమం గురించి అమెచ్యూర్ ఎంటీబీ రోడ్ రేస్ (23 కి.మీ) విభాగంలో పాల్గొన్న హెచ్‌సీఎల్ గ్రూప్ ప్రెసిడెంట్ స్ట్రాటజీ, సుందర్ మహాలింగం మాట్లాడుతూ, సైక్లింగ్ అనేది మానవ సామర్థ్యాన్ని అన్లాక్ చేసేందుకు, పట్టణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి శక్తివంతమైన మార్గం అన్నారు. హైదరాబాద్, నోయిడా చెన్నైలో గత ఎడిషన్లతో సహా హెచ్‌సీఎల్ సైక్లోథాన్కు వచ్చిన ఉత్సాహ భరితమైన స్పందన నిజంగా స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిట్నెస్, సుస్థిరత, సముదాయ స్ఫూర్తి ని సాధించడంలో మాతో చేరిన కార్పొరేట్లు, ఔత్సాహికులకు మేము కృఎతజ్ఞతలు తెలిపారు. హెచ్‌సీఎల్ సైక్లోథాన్ వృఎత్తిపరమైన సైక్లిస్టకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వేదికను అందించడంతోపాటు సైక్లింగ్ను ఫిట్నెస్ క్రీడగా స్వీకరించేలా తదుపరి తరాన్ని ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. విజేతలకు అభినందనలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి హృఎదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అందరితో కలిసి మేము ఆరోగ్య కరమైన, పచ్చని భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. సైక్లోథాన్లో ప్రొఫెషనల్ రోడ్ రేస్ (52 కిమీ), అమెచ్యూర్ రోడ్ రేస్ (52 కిమీ), అమెచ్యూర్ ఎమ్టిబి రోడ్ రేస్ (23 కిమీ), అమెచ్యూర్ రోడ్ రేస్ (23 కిమీ), గ్రీన్ రైడ్ (10 కి.మీ) సహా వయస్సు విభాగాలు, నైపుణ్య స్థాయి లలో పాల్గొనడాన్ని ప్రోత్సహించేందుకు వివిధ విభాగాలు ఉన్నాయి. ఈ సైక్లోథాన్కు హైదరాబాద్ సైక్లింగ్ రివల్యూషన్, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ వంటి సైక్లింగ్ గ్రూపుల నుంచి చక్కని భాగస్వామ్యం లభించింది **విజేత వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి :** కేటగిరి : పురుషులు, మహిళలు ప్రొఫెషనల్ 52 కి.మీ.: రోడ్ రేస్ విజేత దినేశ్ కుమార్, ముస్కాన్ రన్నరప్: సాహిల్ కుమార్ ఛాయానికా గొగోయ్ ,1 వ రన్నరప్: హర్ష్వీర్ సింగ్ స్వస్తి సింగ్ ,అమెచ్యూర్ 52 కి.మీ. రోడ్ రేస్ విజేత,విజేత నిహాల్ నదాఫ్ అర్పిత, కేతన్ పాండ్యా,రన్నరప్: సోహెల్ బర్గిర్ ,జినాత్ సయ్యద్, 1వ రన్నరప్: వరుణ్ రెడ్డి, అనామికా వర్మ అమెచ్యూర్ 23 కి.మీ. రోడ్ రేస్ : విజేత హర్ష్ పవార్, బార్నలి మెహ్తా రన్నరప్ : రాహుల్ కుంద్రా,నేహా తార్నాచా,1 వ రన్నరప్ : ఓజస్ భనాగ్ ,వందనా ధావతే అమెచ్యూర్ 23 కి.మీ. ఎంటీబీ రెస్:విజేత అన్వేష్ పరీక్, సంధ్యా మౌర్య,రన్నరప్: మొహ్సిన్ ఇస్మాయిల్, రుతిక రవీంద్ర గైక్వాడ్: 1వ రన్నరప్ : ముకుల్ మీనా,కరేన్ మార్షల్

# డీజే వాహనాన్ని సీజ్ చేసిన జవహర్‌నగర్ పోలీసులు

## వాహన యజమాని సంపత్, ఆర్గనైజర్ దేవయ్యలపై కేసులు నమోదు

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః నిబంధనలకు విరుధంగా అర్ధరాత్రి సమయంలో భారీ డిజే సౌండ్ వినియోగించిన వాహనాన్ని జవహర్‌నగర్ పోలీసులు సీజ్ చేశారు. డీజే వాహన యజమాని సంపత్, ఆర్గనైజర్ దేవయ్యలను అదుపులోకి తీసుకున్నారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వికాలాంగుల కాలని, రేణుక ఎల్లమ్మ కాలనీలో శనివారం అర్ధరాత్రి దాటిన సమయంలో డీజే సౌండ్ ఏర్పాటు చేసుకుని డ్యాన్సులు చేస్తున్నారు. సమీప కాలనీల్లో దివ్యాంగులు, వృద్దులు నివసిస్తున్నారు. బారీ డీజే సౌండ్‌తో డ్యాన్సులు చేస్తుండటంతో స్థానికులకు ఇబ్బందులు కలగడంతో 100కు సమాచారం అందించారు. అస్థలానికి పోలీసులు చేరుకుని సౌండ్‌ను బంద్ చేయించి వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకవెళ్లారు. వాహన యజమాని సంపత్, ఆర్గనైజర్ దేవయ్యలపై బిఎన్ఎస్ 223(ఎ) 292, 21బై76 సీపీ యాక్టు కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ ఎస్ సైదయ్య తెలిపారు. ఎవరైనా రాత్రి 10.30 గంటల తర్వాత డీజే గాని బ్యాండ్ వినియోగించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గమ్మ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

## హాజరైన కేంద్ర బొగ్గు, పెట్రోలియం శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రతి మనిషికి దైవ చింతన అవసరం అని, భగవంతుని ధ్యానం తో మనిషి సంపూర్ణంగా మారుతారని కేంద్ర బొగ్గు, పెట్రోలియం శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం యూసఫ్ గూడ డివిజన్ హైలం కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గమ్మ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు, పెట్రోలియం శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పునాది నుండి ఆధ్యాత్మిక సేవల వరకు సాగించిన ప్రయత్నాలను ప్రశంసించారు. ఆలయ స్థాపకులు బండి రాజేందర్, డి.లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, సత్యనారాయణ వ్రతం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం పూజా విధుల ద్వారా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. అన్నదాన కార్యక్రమంలో శ్రద్ధగా భక్తులకు అన్నప్రసాదం అందించడంలో నిర్వాహకులు విశేష కృఎషి చేశారు.కార్యక్రమంలో ఆలయ సభ్యులు ప్రభాకర్, మధు, సుధీర్, రాజు, హరి, రవి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలకు సహకరించారు.

### జాతీయ లోక్ అదాలత్‌ద్వారా యాక్సిడెంట్ కేసు పరిష్కారంకింద బాధితులకు చెక్కును అందజేసిన శ్రీరామ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీవారు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో నిర్వహించిన లోక్ ఆదాలత్ కార్యక్రమంలో చీఫ్ జడ్జి , సభ్యురాలు యార రేణుక సమక్షంలో యాక్సిడెంట్ కేసుకు సంబంధించి బాధిత పార్టీలకు శ్రీరామ జనరల్ ఇన్సూరెన్స్ తరపున రూ.1,18,50,000ల నష్టపరిహారం అవార్డ్డ్ చెక్కును చీఫ్ జడ్జి సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. కలార్చనల సమక్షంలో బాధిత పార్టీలకు అందజేశారు.

### బోయిన్‌పల్లిలోని ఏస్టీ బాయ్స్ ఆశ్రమ స్కూల్‌లో నూతన డైట్ మెనూను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు,వసతి గృహాల విద్యార్థులకు సంబంధించి డైట్ మెనూను,కాస్మోటిక్స్ ఛార్జీల పెంపుకు సంబంధించిన మెనూ కరపత్రాన్ని కంటోన్మెంట్ ఏమ్మెల్యే శ్రీగణేష్ బోయిన్‌పల్లిలోని ఏస్టీ బాయ్స్ ఆశ్రమం స్కూల్‌కువెళ్ళి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆర్.పి.ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. శివరాజ




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఎ ా ి వా దీ ఎ ట ౦ హుమాయున్‌నగర్‌లో డా. బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో ప్రతిష్టించిన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం 145 వారాల నివాళి సమర్పణను పురస్కరించుకుని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే )రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.శివరాజ్, ఏస్సీ,ఎస్టీ ఆర్.పి.ఎస్. ఏగ్జిక్యూటీవ్ ప్రెసిడెంట్ సెంట్రల్ యూనియన్ అడ్వయిజర్ మాతా రమాబాయి మహిళా మండలి తరపునకూడా ఏ. శివరాజ్ పాల్గొని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి,ప్రత్యేకంగా క్యాండిల్ వెలిగించి,అగర్‌బత్తిలు ముట్టించి, ఘనంగా పూజలు నిర్వహించారు.



ఆల్వాల్ : ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ ఇంద్రా నగర్ కాలనీ లో హనుమాన్ దేవాలయం దగ్గర దత్తజయంతి సందర్భంగా హోమం అన్నదానం కాసర్యక్రమం నిర్వహించచడంజరిగింది.ఇ కార్యక్రమం లో రాష్ట్ర ఓ. బి. సి., నాయకులు చిత్రాల సంతోష్ సాగర్, ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ పంతులు, ఆకాశ్, రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు పాండు సాగర్, విజయ్ కుమార్వ్యం కుమార్, చంటి, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పుల్లయ్య పై వెంటనే చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కె యాసిన్



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల చేర్యాల యందు సర్వే నిర్వహించడం కోసం విద్యార్థి సంఘాలుగా హాస్టల్ కి వెళ్లి ప్రిన్సిపల్ పుల్లయ్య పర్మిషన్ లేదని కలెక్టర్ గారు లేదా మా సెక్రెటరీ గారు పర్మిషన్ లెటర్ ఇస్తే మా హాస్టల్ లోకి అనుమతి ఇస్తామని చెప్పడంతో విద్యార్థి సంఘాలుగా హాస్టల్ గేటు ముందు నిరసన తెలియజేయడం జరిగింది గతంలో చేర్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అనేక రకాల అవినీతిలో జరిగాయని అందులో భాగంగానే ఈ ప్రిన్సిపల్ గారు ఆరోపణలు ఎదుర్కొన్నారని గతంలో విద్యార్థులు అర్ధరాత్రి గొడవ పడి రాత్రి సమయంలో బయట కనిపించిన సందర్భంలో ఏఐఎస్ఎఫ్ గా వెళ్లి గతంలో ఉన్న ఆర్ సి ఓ నిర్మల గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని అదేవిధంగా చాలా రకాల ఆహార పదార్థాలు సరి అయిన నాణ్యత లేకుండా వండుతున్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఈరోజు హాస్టళ్లకు అలోలేదని అజమానించడం సరైన పద్ధతి కాదని అన్నారు అనేక రకాల అవినీతి లకు చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కేంద్రంగా ఉందని పిల్లలకు అందించాల్సిన గుడ్లు పండ్లు కూరగాయలు వంట సామాగ్రి బియ్యం ఇలా మొదలగునవి దొడ్డుదారిలో అక్కదారి పడుతున్నాయని ఆరోపించారు వెంటనే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల చేర్యాల ప్రిన్సిపల్ పై అదేవిధంగా అందులో పని చేస్తున్న సిబ్బందిపై వెంటనే విచారణ చేపట్టి వీరిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ లో డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో యాసిన్,అవినాష్,ఆర్వీంద్, నరేందర్,అభి పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి జాతర మరియు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

### : డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసానికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పోర్ట్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి విచ్చేసి ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మైలారం మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగడాలని ఆ భగవంతుని కోరుకున్నారు అనంతరం గ్రామస్తులు



మరియు గ్రామ పెద్దలు వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ రాథోడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజి రెడ్డి పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, పండరి రెడ్డి ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ యువ నాయకుడు మరియు అనంతసాగర్ గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంద ఉపన్యాసాల సారం గద్దర్ రాసిన ఒక్క పాటతోనే సాధ్యం

### మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట:మేజర్ న్యూస్: గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గద్దర్ రాసిన పాటల జీవకనం,తరగని గని,లష్కర్,అండర్ గ్రౌండ్ పుస్తకాలను ఆవిష్కరించారు.ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక విపంచి కళా నిలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విచ్చేసి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,తెలంగాణ సాహిత్య అకాడమి మాజి చైర్మన్ నందిని సిధారెడ్డి,కవి,గాయకులు,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,మాజి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,జెఏసి నాయకులు డాక్టర్ జి.పాపయ్య,తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు జి.సత్తయ్య,వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగా చారి,సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీ రాములు,ఉపాధ్యాయ సంఘం నేత ఆస లక్ష్మణ్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ లతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు హరీష్ రావు.అనంతరం గద్దర్ తో తమకున్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు ప్రముఖ కవులు, రచయితలు,ఎమ్మెల్సీ,మాజీ శాసనసభ సభ్యులు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ పదవులకోసం ఆశపడకుండా తన తండ్రి పోరాటాన్ని,చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గద్దర్ కొడుకు సూర్య కిరణ్ తీసుకున్నారని అభినందించారు. ఈ ఐదు దశాబ్దాలలో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నాడని విప్లవ ఉద్యమం,తెలంగాణ ఉద్యమం,దళిత ఉద్యమం ఇలా ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించాడు గద్దరన్న అని కొనియాడారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం తనకు కలిగిందని ఒక ప్రజా నాయకుడు చేసే వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాటలో ఉంటుందన్నారు.చాల సామాన్య పదాలతో ప్రజల హృదయాల్లోకి చేరే విదంగా గద్దరన్న పాటలు ఉంటాయని గద్దరన్న బౌతికంగా మన మధ్య లేకపోయినా కూడా పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటాడన్నారు.పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉగ్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిందని 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన తెరాస ఎమ్మెల్యేలను,ఎంపిలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను నిలపెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దరేనని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమానికి,కెసిఆర్ కి అండగా కూడా గద్దర్ నిలబడ్డారని గద్దర్ పుట్టిన ఉమ్మడి మెదక్ జిల్లా తూప్రాన్ లో నీళ్లులేవని హల్దీ వాగులో నుండి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే కేవలం ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి ఆయనతోనే ప్రారంభించామని తెలిపారు.తెలంగాణ వచ్చాక జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని గద్దర్ లెటర్ రాస్తే వారికీ అక్కడికక్కడే ఒక్క సంతకంతో జీతాలు పెంచిన కెసిఆర్ అది గద్దర్ కి కెసిఆర్ ఇచ్చిన గౌరవమని వివరించారు.సిద్దిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం తమకు చాల గౌరవమని పెట్టించే బాధ్యత తనదేనని గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ చేయ్యాలని తాను సహకారం అందిస్తానని సూర్య కిరణ్ కు హామీ ఇచ్చారు.స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్ళు అవుతున్నా కూడా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయని అవి చెదిరి పోవాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకు పోవాలన్నారు.ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచనకు అనుగుణంగా వెళ్లదో ఎక్కడ అణిచివేత ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట గద్దర్ ఆ రోజుల్లోనే చెప్పారని నేడు నందిని సిద్దారెడ్డి అదే బాటలో పయణించి ప్రభుత్వ ప్రోత్సాహాన్ని తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిద్దారెడ్డి మన సిద్ధిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు.త్వరలోనే సిద్దిపేటలో గద్దరన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను నిర్వహించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న పలు ప్రజాసంఘాల ప్రతినిధులు,కవులు,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు గ్రూప్ 2 పరీక్షలు ఉన్నందున కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో ఆదివారం రోజున తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నేడు ప్రజావాణి కార్యక్రమం కోసం జిల్లా ప్రజలెవరు కలెక్టరేట్ కు రాకూడదని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఆ ప్రకటనలో కోరారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం



రేగోడు మేజర్ న్యూస్: శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాన్ని రేగోడు మండలంలోని జగిర్యాలలో ఆదివారం బండ్లను అందంగా అలంకరించి ఆలయం చుట్టూ తిప్పారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులను చెల్లించుకొని జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### పిఎంఆర్ యువసేన నాయకులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పులిమామిడి రాజన్న జన్మదినం సందర్భంగా పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి స్వాములకు అల్పాహారం నిర్వహించడం జరిగింది. ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా పులిమామిడి రాజన్న పై వుండాలని వారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని అయ్యప్ప స్వాములు ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రవి గురు స్వామి, నరేంద్ర స్వామి, చింటూ స్వామి, సాయి స్వామి, సతీష్ స్వామి, రాము స్వామి, అంజి స్వామి, రాఘవేంద్ర స్వామి, చిన్ను స్వామి, హరి స్వామి, మైపాల్ స్వామి,పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొనడం జరిగింది.

## పద్మశాలి ఐక్యవేదిక సభ్యునికి సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్ర పద్మశాలి సంఘం ఐక్యవేదిక కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన బూట్ల శ్రీపతిని పద్మశాలి సంఘం నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్ లో సన్మానించారు.పద్మశాలి సంఘం నాయకులు ద్యావనపల్లి శ్రీనివాస్,బూట్ల సూర్య ప్రకాష్,వడ్డేపల్లి మల్లేశం,వెల్ది సత్యం,చేర్యాల రవీందర్,బొల్లి సత్తయ్య, కొక్కుల పండరి,రాజు, అన్నల్దాస్ గౌరీ శంకర్,రమేష్ కొండ ప్రసాద్,పాము సత్తయ్య,కొండ్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.